# అల్లరి

ALLARI



## చెప్పుకోండి

- అరుగు గోడకు అరచేయి?

  **- పిడక**

- పొట్టలో వేలు. నెత్తి మీద రాయి?

  **- ఉంగరం**

- ఇనుప ముద్దోడు. కానీ ఇంటికి గట్టోడు?

  **- తాళం బుర్ర**

## మంచి మాట



ఒక ఆదర్శాన్ని నమ్మిన వ్యక్తి
వెయ్యి తప్పులు చేస్తే..
ఏ ఆదర్శమూ లేని మనిషి
యాభైవేల తప్పులు చేస్తాడు.

**- స్వామి వివేకానంద**

## మీకు తెలుసా?

**రాయల్** ఎన్‌ఫీల్డ్ బైకులకు ఉండే క్రేజే వేరు! అయితే, ఈ సంస్థ మొదట్లో యుద్ధాల కోసం తుపాకుల్ని తయారుచేసేది. మోటార్ బైక్‌ల తయారీ రంగంలోకి అడుగుపెట్టినా.. తుపాకులు, యుద్ధాలకు సంబంధించిన పేర్లను విడిచిపెట్టడం లేదు. 1901లో రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారుచేసిన మొదటి బైక్‌కు 'బుల్లెట్' అని పేరు పెట్టింది. ఈ సంస్థ నుంచి వచ్చే వివిధ మోడళ్లకు కూడా.. హంటర్, షాట్‌గన్, గెరిల్లా లాంటి పేర్లే ఎక్కువగా పెడుతున్నది.



## రంగులేయండి





**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

## తెలుగు కథ

# తోపు

... పత్తిపాక మోహన్

**చెన్నాబ్రామలింగంను** ఒకపారి పరీక్ష వడుదామని పక్కూరి ఇకమతులోడు అచ్చిండు. ''ఇగో.. నువ్వు అన్నిటికీ సముదానాలు జెప్తవట గదా! నీ తెలివి ముచ్చట దునియా మొత్తం దెల్సింది. నువ్వు నాకొక్క  సముదానం జెప్తే.. నువ్వు తోపు అని నేను గూడ ఒప్పుకొంట!'' అన్నడు. దానికి చెన్నాబ్రామలింగం.. ''ఓ! దాందేముంది? గట్లనే అడుగు'' అన్నడు. ''ఇగో.. మనం సచ్చిపోయినంక మనకేం జరుగుతదో జెప్తవా మరి!'' అంట అడిగిండు ఇకమతులోడు. దానికి చెన్నాబ్రామలింగం ముసిముసిగ నవ్వుకుంట.. ''సరే! నడువు'' అన్నడు. పొద్దుగాల నుంచి నాత్రి దాంక 'నడువు.. నడువు' అంట ఊరంత దిప్పిండు. చెన్నాబ్రామలింగం ఏం జేస్తున్నడో.. ఎటు దోల్కవోతుండో.. ఎందుకు దోల్కవోతుండో! ఈ ఇకమతులోనికి ఏం సమజయితలేదు. ఆరేడు గొట్టంగ ఒక బొందలగడ్డ కాడికి దోల్కవోయిండు. ఆడ ఓ పీనుగును వట్టుకొని సుట్టాలందరు ఏడ్వవట్టింద్రు. ఆ ఇకమతులోన్ని దగ్గరికి విలిశి.. ''ఇగో! సచ్చిపేయినంక మనకేం జరుగుతదో.. గీ పీనుగు నీకు జెప్తది! దాన్ని అడుగు!'' అని జెప్పి, అక్కడికెంచి ఎల్లిపేయిండు చెన్నాబ్రామలింగం.



## టంగ్ ట్విస్టర్స్



If practice makes perfect
and perfect needs
practice, I'm perfectly
practised and practically

## అమర్చండి



R E A P

□ □ □ □

**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

## పద్యం - భావం

**హీనగుణమువాని నిలు సేరనిచ్చిన**
**ఎంతవానికైన నిడుము గలుగు!**
**ఈఁగ కడుపు జొచ్చి యిట్టట్టు చేయదా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** చెడ్డవారిని నమ్మి ఇంట్లో ఆశ్రయమిస్తే.. మనకే ఆపద కలిగిస్తాడు. ఎలాగంటే, ఎంతటి వారికైనా కడుపులోకి ఈగలు, పురుగులు ప్రవేశిస్తే బాధ కలగడం సహజమే కదా!